Digital, tmedia.net.in

# టీ-మీడియా

నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

మంగళవారం 11/08/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఆర్టీసీ డ్రైవర్‌కు రూ.50 లక్షల చెక్కు అందజేత



**టీ మీడియా, ఆగస్టు 10, జగిత్యాల :**
రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎం.డి. మాదర్‌కు ఆర్టీసీ యాజమాన్యం అండగా నిలిచింది. యూబీఐ) పథకం కింద ప్రమాద బీమా పరిహారంగా రూ.50 లక్షల చెక్కును అందజేశారు.కోరుట్ల డిపోకు చెందిన డ్రైవర్ ఎం.డి. మాదర్ గత అక్టోబర్ 9న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తన కుడి కాలు కోల్పోయారు.ఈ నేపథ్యంలో యూబీఐ పథకం కింద లభించిన ప్రమాద బీమా ప్రయోజనంలో భాగంగా ఆర్టీసీ యాజమాన్యం రూ.50 లక్షల చెక్కును అందజేసింది. ఈ మేరకు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి , యూపీఐ బ్యాంక్ సీజీఎం ఎం రవీంద్రబాబు, డీజీఎం ఎన్ సత్యనారాయణ బాబ్జి , ఏజీఎం రంజన్ కుమార్ మిశ్రా ఆధ్వర్యంలో బాధిత డ్రైవర్ ఎం.డి. మాదర్‌కు రూ.50 లక్షల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమానికి ఆర్టీసీ యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రమాదంలో కాలు కోల్పోయిన తనకు యూబీఐ పథకం ద్వారా రూ.50 లక్షల ఆర్థిక సహాయం అందించిన ఆర్టీసీ యాజమాన్యా నికి డ్రైవర్ ఎం.డి. మాదర్ , కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# నాగార్జునసాగర్‌లో వరుణయాగం

## ⏭పూర్ణాహుతిలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు
## ⏭హాజరైన మంత్రులు, ముఖ్యనేతలు



**టీ మీడియా, ఆగస్టు 10,నాగార్జునసాగర్ :** రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలని దేవుళ్లను వేడుకుంటూ ప్రభుత్వం నిర్వహించిన మహా వరుణయాగం వేదపండితుల మంత్రోచ్చారణలు, వైదిక క్రతువుల మధ్య శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో సంపూర్ణమైంది. నాగార్జునసాగర్‌లోని విజయ్ విహార్ వద్ద కృష్ణానది ఒడ్డున నిర్వహించిన ఈ పవిత్ర వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని రుత్వికుల మార్గద ర్శకత్వంలో యాగక్రతువులను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు.

**11 హోమగుండాలు, 108 మంది రుత్వికులు**

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో...వానలు పడాలని ప్రభుత్వం మహావరుణయాగం నిర్వహించింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో 108 మంది రుత్వికులతో 11 హోమగుండాలతో వరుణదేవుని అనుగ్రహాన్ని ఆకాంక్షిస్తూ వైదిక విధానంలో హోమక్రతువులు నిర్వహించారు. భారతీయ సంస్కృతిలో వర్షాలు కురవాలని యాగాలు, యజ్ఞాలు, పూజలు నిర్వహించడం పూర్వీకుల నుంచి వస్తున్న ఆధ్యాత్మిక సంప్రదాయం. ఒకవైపు శాస్త్రీయ అంచనాలు, ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు వెళ్తూనే వర్షం, వ్యవసాయం, ప్రకృతి, మానవ జీవితం పరస్పర సంబంధాన్ని ప్రతిబింబించే సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రకృతి అనుగ్రహించాలని (మిగతా 2లో)

## కరెన్సీకు నోట్లకు ఉండే భద్రతా ఫీచర్లను పట్టాదారు పాస్ పుస్తకాలకు ఇస్తున్నాం



● సీఎం చంద్రబాబు

**టీ మీడియా, ఆగస్టు 10, అమరావతి బ్యూరో :**
ప్రజా సమస్యల పరిష్కారమే తమ ఏకైక అజెండా అని సీఎం చంద్రబాబు అన్నారు. సుపరిపాలనే తమ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఏలూరు జిల్లా కలిదిండిలో చంద్రబాబు పర్యటించారు. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు.
"ప్రధాని మోదీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ సూపర్ స్పీడ్‌లో పరుగెడుతోంది. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు పరిష్కారమయ్యే వరకూ అధికారులు గట్టిగా పని చేయాల్సిందే. పట్టాదార్ పాస్ పుస్తకంపై వేరే వాళ్ల ఫొటో వేసుకుంటే ఊరుకుంటామా? గత ప్రభుత్వ విధ్వంసం వల్ల అనేక సమస్యలు వచ్చాయి. భూసమస్యలపైనే ఎక్కువ అర్జీలు వచ్చాయి. ఎట్టి పరిస్థితుల్లో భూసమస్యలను పరిష్కరించాలని అనుకున్నాం." "సమస్యలు పరిష్కరిస్తేనే జనాలు జై కొడతారు. లేకపోతే చూశాం కదా 11కి పరిమితం చేశారు. బటన్ నొక్కడం, పరదాల చాటున రావడం, సభలు పెట్టి చెట్లు నరికేయటం గత పాలకులు చేశారు. కానీ మేం ప్రతీ నెలా ప్రజల సమస్యలను తెలుసుకోవాలనే ఈ సమావేశాల ద్వారా ప్రజల్ని కలుస్తున్నాం. కరెన్సీ నోట్లకు ఉండే పటిష్టమైన భద్రతా ఫీచర్లను పట్టాదారు పాస్ పుస్తకాలకు కూడా అమలు చేస్తున్నాం. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ఆస్తుల వివరాలను ట్యాంపర్ చేయకుండా భద్రత కల్పించాం. క్యూ ఆర్ కోడ్ సహా ఇతర సాంకేతిక పరమైన భద్రతా ఫీచర్లను ఏర్పాటు చేశాం. 32.32 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను ఇప్పటి వరకూ రై తులకు, భూ యజమానులకు (మిగతా2లో)

## ఝార్ఖండ్ అసెంబ్లీ ముట్టడిలో ఉద్రిక్తత



● విద్యార్థులపై లాఠీఛార్జ్, వాటర్ కేనాన్ల ప్రయోగం

**టీ మీడియా, ఆగస్టు 10, న్యూఢిల్లీ బ్యూరో :**
ఝార్ఖండ్‌లో నియామక పరీక్షల నిర్వహణలో భారీగా అవకతవకలు జరిగాయని రాంచీలో విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. అసెంబ్లీ వైపు భారీ సంఖ్యలో విద్యార్థులు ర్యాలీగా కదిలారు. అసెంబ్లీ ముట్టడిలో భాగంగా ఆందోళనకారులు భద్రతా బలగాలు ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వాటర్ కేనాన్లను ప్రయోగించి వారిని వెనక్కి పంపే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ముందుకు దూసుకెళ్తున్న భారీ జనసమూహాన్ని అడ్డుకుని, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ఆందోళనకారులపై లాఠీఛార్జ్ చేశారు.

**జాతీయ జెండాలు చేతపట్టిన విద్యార్థులు**

బారికేడ్లను తోసుకుని అసెంబ్లీ వైపు ముందుకు వెళ్లేందుకు నిరసనకారులు తీవ్రంగా యత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, విద్యార్థులకు మధ్య తోపులాట జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బారికేడ్లను ఛేదించుకుని వస్తున్న ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు వారిపై జల ఫిరంగులు ప్రయోగించారు. అయితే, ఈ ఉద్రిక్తతల మధ్య పలువురు విద్యార్థులు బారికేడ్ల పైకి ఎక్కి నిలబడ్డారు. పోలీసులు తమపైకి వాటర్ క్యానన్లతో నీటిని కొడుతున్నప్పటికీ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా, ఆ నీటి ధారల మధ్యే బారికేడ్ల పైనే డ్యాన్స్ చేస్తూ తమ నిరసనను వినూత్నంగా వ్యక్తపరిచారు. అయితే ఈ నిరసనల్లో స్పైడర మ్యాన్ ముసుగు ధరించి ఓ వ్యక్తి పాల్గొన్నారు. ప్రభుత్వం తమ మాటలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే ఝార్ఖండ్?కు వచ్చినట్లు తెలిపాడు. అసలు ప్రభుత్వం మాట వినడానికి ఏదైనా చేయడానికి కూడా ఇష్టపడటం లేదని చెప్పాడు.

**ఆందోళనలో దేవేంద్రనాథ్ మహతో**

ఝార్ఖండ్ లోక్‌తాంత్రిక్ క్రాంతికారి మోర్చా (జేఎల్‌కేఎం) నేత దేవేంద్రనాథ్ మహతో కూడా నిరసనలో పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ చిత్రపటాన్ని (మిగతా2లో)

## లేబర్‌కోడ్‌కు వ్యతిరేకంగా పోరాటం




● రాష్ట్రవ్యాప్తంగా జైల్ భరో కార్యక్రమం

**టీ మీడియా, ఆగస్టు 10, హైదరాబాద్ బ్యూరో :**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని రాష్ట్రంలో పలుచోట్ల జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈ నిరసన చేపట్టారు. ఆందోళనకారులను రోడ్డుపై నుంచి తరలించే క్రమంలో కార్మికులు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. ధర్నాలో పాల్గొన్న కార్మికులు, రాజకీయ నేతలు పలు డిమాండ్‌లతో కేంద్రానికి వ్యతిరేకంగా రాస్తారోకో నిర్వహించారు.

**పోలీస్ స్టేషన్ ఎదుట బైటాయింపు**

ఖమ్మంలో జైల్ భరో కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు, కార్మికులు ఆందోళనకు దిగారు. పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. నిరసనను అడ్డుకునేందుకు యత్నించిన అధికారులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా అరెస్టు అయ్యారు. మోదీ సర్కార్ నిరంకుశ విధానాలను అమలు చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ చట్టాలు కార్పొరేట్ శక్తులకు మేలు కలిగేలా ఉన్నాయని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కార్మికుల ఆవేదన వ్యక్తం**

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ఆటోనగర్‌లో జైల్‌భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇసుక లారీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో వివిధ అధికారులు పాల్గొన్నారు. రవాణా రంగంపై కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నిబంధనలు లారీ యజమానులు, డ్రైవర్లు, కార్మికులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీటితో పాటు అధికమవుతున్న డీజిల్, పెట్రోల్ ధరలను నియంత్రించాలని కోరారు. ఇతర రాష్ట్రాల నుంచి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ఫిల్టర్ ఇసుక తయారీపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

**తీవ్ర తోపులాట**

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్?లో రైతు, కార్మిక సమస్యలపై ఆందోళకారులు నిరసన చేపట్టారు. ఉపాధి హామీ పథకంపై తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకోతో భారీగా ట్రాఫిక్ ఏర్పడటంతో ఆందోళనకారులను రోడ్డుపై నుంచి తరలించే క్రమంలో కార్మికులు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. ప్రజల గొంతును అణిచే ఈ దమనకాండను తీవ్రంగా ఖండిస్తున్నామని మండిపడ్డారు.

## ఇళ్లపై మాటల యుద్ధం

● పొంగులేటి, కౌశిక్ రెడ్డి మధ్య వార్



**టీ మీడియా, ఆగస్టు 10, కమలాపూర్ :**
హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో సోమవారం ఏర్పాటు చేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఇళ్ల ప్రారంభోత్సవం మరియు లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కోసం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేదికపై జరిగిన పరిణామాలు ఒక్కసారిగా రాజకీయ దుమారాన్ని రేపాయి.

**గత ప్రభుత్వంపై మంత్రుల విమర్శలు**

ఈ కార్యక్రమంలో మంత్రులు ప్రసంగిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. గత పాలకులు ఇళ్ల నిర్మాణ పనులను అర్ధాంతరంగా నిలిపివేసి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని విమర్శించారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి మిగిలిన పనులన్నీ పూర్తి చేసి, ఇప్పుడు అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందిస్తోందని మంత్రులు (మిగతా2లో)

## ముగిసిన మెడికో ప్రియాంక అంత్యక్రియలు

● శిక్షపడేలా చూస్తామని మంత్రుల హామీ



**టీ మీడియా, ఆగస్టు 10, గద్వాల :**
బంధు మిత్రుల కన్నీటి మధ్య మెడికో ప్రియాంక అంతిమ సంస్కారాలు స్వగ్రామం అయిజలో ముగిశాయి. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ కుటుంబసభ్యులతో పాటు బంధుమిత్రులు డిమాండ్ చేశారు. నిందితులకు కఠినశిక్ష (మిగతా2లో)

# రోగులు ఎక్కువ మాత్రలు తక్కువ



● ఔషధాల కొరతను ఎదుర్కొంటున్న ప్రభుత్వాసుపత్రి

**టీ మీడియా, ఆగస్టు 10, మహబూబ్‌నగర్ :**
మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఉన్న వెల్‌నెస్ కేంద్రం సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. ఏడు గదులు ఉండాల్సిన చోట ఒకటే గది. దీంతో వైద్యం అందించేందుకు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒకే గదిలో అన్ని విభాగాలు నిర్వహిస్తుండగా ఔషధాల గదిలో సిబ్బంది కూర్చోవడమే కష్టంగా ఉంది. దీంతో పాటు ఫార్మసీ స్టోర్, ఫిజియోథెరపి నిర్వహణ భారంగా మారింది. దీనికి తోడు ఔషధాల దొంగలు ఇక్కడ ఎక్కువే. ఇక్కడ పనిచేస్తున్న కొందరు సిబ్బందే మందులు మాయం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకటి కాదు రెండు కాదు మూడు నెలల్లోనే ఏకంగా ఆరు వేలకు పైగానే ఔషధ స్ట్రిప్‌లు కనిపించకుండా పోయాయి.

**సమస్యల వలలో వెల్‌నెస్ కేంద్రం**
ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాంతాల వారికి ఓపీ సేవలు అందించడానికి ప్రభుత్వం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వెల్‌నెస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. విశ్రాంత ఉద్యోగులు, పాత్రికేయులు, ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు దూర ప్రాంతాల నుంచి కూడా ఈ వెల్‌నెస్ సెంటర్‌కు వచ్చి రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, ఇతర దీర్ఘకాలిక రోగాలకు ఔషధాలు తీసుకుంటున్నారు. పరీక్షలు చేసిన అనంతరం వారి గుర్తింపుకార్డు ప్రకారం నెలకు సరిపడా ఔషధాలను ఉచితంగా అందజేస్తారు. అయితే ఈ కేంద్రంలో 25 మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తుండగా కేవలం ఒక్క గదిని మాత్రమే కేటాయించారు.

**సరిపడినంతగా లేని ఔషధాలు**
ప్రతి రోజు రెండు వందల మంది వస్తుండగా అరకొర వసతులతో ఇబ్బందులు తప్పడం లేదు. దీనికి తోడు ఔషధాలు సరిపడా ఉండడం లేదు. దీర్ఘకాలిక రోగాలైన రక్తపోటు, మధుమేహం బాధితులు వస్తుంటారు. నరాల బలహీనత, బలాన్నిచ్చే ఔషధాలు ఎక్కువగా తీసుకుంటారు. ఇక్కడ ఆవి మాత్రం అందుబాటులో ఉండటం లేదు. దూరప్రాంతాల నుంచి వచ్చేవారికి మందులు దొరకక ఉసూరుమని వెనుదిరుగుతున్నారు. రోగుల వివరాలు రాసుకొని మందులు వచ్చిన తర్వాత ఫోన్లు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

**మందులు ప్రైవేటు మెడికల్ దుకాణాలలో**
వెల్‌నెస్ కేంద్రంలో తలెత్తిన సమస్యలపై సంబంధిత ఆరోగ్యశ్రీ ట్రస్ట్ అధికారులను సంప్రదించినట్లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు తెలిపారు. కానీ చర్యలు శూన్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక విలువైన మందులు ప్రైవేటు మెడికల్ దుకాణాలలో దర్శనమిస్తున్నాయనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై విచారణ చేస్తున్నామని బాధ్యులు ఎవరనేది తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వెల్‌నెస్ కేంద్రంలో అందించే చికిత్స, తీసుకున్న మందుల వివరాలు ఎప్పటికప్పుడు అంతర్జాలంలో నమోదు చేస్తారు. కాగా మందుల కుంభకోణానికి సంబంధించి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలంటూ సంబంధిత జిల్లా అధికారులకు లోకాయుక్త నోటీసులు జారీ చేసింది.

# తాగునీటి కొరకు పొదుపుగా ఉపయోగిస్తాం

● ఇరిగేషన్ ఎస్ ఈ : మంగళ పూడి వెంకటేశ్వర్లు



**టీ మీడియా ,ఆగస్టు 10 ,కూసుమంచి:**
ప్రస్తుతం పాలేరు జలాశయంలో ఉన్న నీటిని ప్రజల తాగునీటి అవసరాలకు కొరకు పొదుపుగా ఉపయోగిస్తామని ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ మంగళ పూడి వెంకటేశ్వర్లు వెల్లడించారు. పాలేరు జలాశయ ఇన్ఫ్లో కాలువ రంగుల బ్రిడ్జి వద్ద గేట్లను, పెద్ద కాలువ, పాత కాలువ గేట్లను, అలాగే జలాశయ నిలువ నీటిని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్వర్షాభావ పరిస్థితులు ఉన్నందున నాగార్జున సాగర్ నుండి ఎడమ కాలువకు నీటి విడుదల లేనందున, వ్యవసాయ సాగు కొరకు నీటిని విడుదల చేయడం ఉండదన్నారు. ఒకవేళ సాగర్ నుండి నీటి విడుదల జరిగితే జలాశయం పూర్తి స్థాయిలో నీటిని నింపిన తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగునీటిని విడుదల చేస్తామని ఆయన చెప్పారు. ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు, .ప్రస్తుతం నీటిని భద్రపర్చుటకు కావాల్సిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ ఈ మంగళ పూడి వెంకటేశ్వర్లు స్పష్టంగా వివరించారు. ఎస్ ఈ వెంట ఈ ఈ, జే ఈ ఈ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జైల్ భరోతో దద్దరిల్లిన బస్టాండ్ సెంటర్





● నేతల అరెస్టులతో ఉద్రిక్తత

**టీ మీడియా,ఆగస్ట్10,సింగరేణి(కారేపల్లి):**
కేంద్ర ప్రభుత్వ కార్మిక,కర్షక,రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం దేశవ్యాప్తంగా చేపట్టిన 'జైల్ భరో' కార్యక్రమం కారేపల్లిలో ఉద్రిక్త పరిస్థితుల నడుమ కొనసాగింది. సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు,వ్యవసాయ కార్మికులు,రైతులు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కారేపల్లిలో భారీ ర్యాలీ నిర్వహించిన ఆందోళనకారులు బస్టాండ్ సెంటర్‌కు చేరుకుని రాస్తారోకో,మానవహారం చేపట్టారు.దీంతో ప్రధాన రహదారిపై కొద్దిసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కార్మికులు పెద్దఎత్తున నినాదాలు చేయడంతో బస్టాండ్ ప్రాంతం మార్మోగింది.

**నాగేశ్వరరావు అరెస్టుతో ఉద్రిక్తత**
రాస్తారోకో కొనసాగుతున్న సమయంలో కారేపల్లి ఎస్సై బైరు గోపీ ఆధ్వర్యంలో పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావును అదుపులోకి తీసుకుని పోలీసు వాహనంలో స్టేషన్‌కు తరలిస్తుండగా కార్మికులు ఒక్కసారిగా పోలీసు వాహనానికి అడ్డుపడ్డారు.తమ నాయకుడిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.అనంతరం నాగేశ్వరరావును పోలీసులు స్టేషన్‌కు తరలించారు.ఆ తర్వాత ఆందోళనలో పాల్గొన్న పలువురు ప్రజాసంఘాల నాయకులను కూడా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అరెస్టులతోనూ వెనక్కి తగ్గని నాయకులు,కార్మికులు పోలీస్ స్టేషన్‌లో సైతం తమ నిరసనను కొనసాగించారు.

**'కార్మికుల హక్కులను కాలరాస్తే ఊరుకోం'**
ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు,సీఐటీయూ మండల కన్వీనర్ కె.నరేంద్ర మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పేదలు, కార్మికులు,రైతుల ప్రయోజనాలకు విరుద్ధమైన విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు.పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించే ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాల్సింది పోయి రేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధానాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు కేశగాని ఉపేందర్,యనమనగండ్ల రవి,పాసిని నాగేశ్వరరావు,ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు సురభాక ధనమ్మ,కొండబోయిన ఉమావతి,సీఐటీయూ నాయకులు ముక్క సీతారాములు,అజ్మీర శోభన్,సోమందుల నాగమణి, ఎల్లబోయిన రాధ,గుర్రం వెంకటేశ్వర్లు, కేలోత్ రవి,శనగ రాంబాబు, ఆదెర్ల వినయ్,రేగళ్ల మంగయ్య,కరపటి సీతారాములు, కొండల్‌రావ, ఇస్మాయిల్, కళ్యాణి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గురుకులం కేజీబీవీల్లో

● ఆహార భద్రతాధికారులుతనిఖీలు



**టీ మీడియా, ఆగస్టు 10,పుల్కల్ :**
సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని సింగూరులోని టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్/కళాశాల, పుల్కల్లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వంటశాలలు అపరిశుభ్రంగా ఉన్నాయంటూ ఆహార భద్రత తనిఖీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆహార భద్రత అధికారులు ఆయా వసతి గృహలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార మెను సక్రమంగా నిర్వహించడం లేదని, ఫుడ్ టెస్టింగ్ రికార్డుల నిర్వహణలో డొల్లతనం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని మండి పడ్డారు. ఆయా వసతి గృహాల్లో ఆహార భద్రత, పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఆహార నిర్వహణ విధానాలను ఆహార భద్రత అధికారులు పరిశీలించారు.

**కళాశాలలో తీవ్ర లోపాలు**
టీజీఎస్‌ఈబ్ల్యూఆర్ఎస్/జూనియర్ కళాశాలలో ఈ సందర్భంగా పలు లోపాలున్నట్లు గుర్తించారు. వంటశాల గదులు పాచిపోయి ఉండటంతో పాటు నీరు నిల్వ ఉండటాన్ని గమనించి నిర్వహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, నిల్వ ఉంచిన సరుకుల్లో పురుగులు, నల్లని కీటకాలు ఉన్నట్లు తేలింది. వంటశాలల్లో పరిశుభ్రత పాటించడం లేదని, కిటికీలకు రక్షణ మెష్లు ఏర్పాటు చేయలేదని పరిశీలనలో తేలింది. ప్రాంగణంలో ఈగలు అధికంగా సంచరిస్తూ ఉం డటాన్ని గమనించారు. దీనివల్ల ఆహారం కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త కామన్ డైట్/ఆహార మెనూ ప్రదర్శించబడినప్పటికీ, దానిని సక్రమంగా అమలు చేయడం లేదు. వడ్డించే ముందు వేడిగా వండిన ఆహారం రుచి, తినడానికి అనుకూలత, నాణ్యత ఉన్నది లేనిది సిబ్బంది, కేర్టేకర్ రుచి చూసి నిర్ధారించాల్సి ఉండగా, అవేమి అక్కడ కనిపించలేదు. ఇందుకు సంబంధించిన ఫుడ్ టెస్టింగ్ రికార్డుల నిర్వహణ కూడా సక్రమం గా పోవడం పట్ల ఆగ్రహం చెందారు.

**పుల్కల్ కస్తూర్బా గాంధీలో...**
పుల్కల్లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కూడా వండిన ఆహారం ముందుగా రుచి, తినడానికి అనుకూలత, నాణ్యతను పరిశీలించే విధానం సక్రమంగా పాటించడం లేదంటూ సంబంధి ఎస్‌ఓ ఇందిరపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహారాన్ని నిర్వహణ బాధ్యలు చూస్తున్న సిబ్బందికి సంబంధించిన మెడికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్లు పరిశీలనకు అందుబాటులో లేవని నిర్ధారించారు. తాగునీరు, ఆహార తయారీకి ఉపయోగించే నీటిని నిర్దిష్ట కాల వ్యవధిలో పరీక్షించడం లేదని, సంబంధిత నీటి పరీక్ష రికార్డులు కూడా అందుబాటులో లేవని గుర్తించారు. ఈ లో పాలను తక్షణమే సరిదిద్ది.ఆహార భద్రత, పరిశుభ్రత, పారిశుద్ధ్యం, పురుగుల నియంత్రణ, ఆహార పదార్థాల సురక్షిత నిల్వ, ఆహార నిర్వహణ సిబ్బంది ఆరోగ్య పర్యవేక్షణ, నీటి నాణ్యతకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులకు అందజేసే ఆహారం విషయంలో విద్యా సంస్థల్లో ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించడం అత్యంత అవసరమని ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పష్టం చేశారు. గుర్తించిన లోపాలను తక్షణమే సరిదిద్ది, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశిం చారు. ఆహార భద్రత నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై అవసరమైన చర్యలు తీసుకోబడతాయని ఆహార భద్రత అధికారులు పేర్కొన్నారు.

# మాషా అల్లా ఎంటర్‌ప్రైజెస్ మోసం

● రంగంలోకి సిట్




**టీ మీడియా, ఆగస్టు 10, విజయవాడలో :**
విజయవాడలో బోర్డు తిప్పేసిన మాషా అల్లా ఎంటర్‌ప్రైజెస్ పేరుతో మోసం కేసులో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. భారీగా ఆదాయం వస్తుందని ఆశపెట్టి ప్రజల నుంచి కోట్లలో డిపాజిట్లు వసూలు చేసి ఆస్తులు పోగేసేందుకు, జల్సాలకు వినియోగించారు. మోసపోయినవారు ఎక్కువగా ఉండటం, పక్క జిల్లాలకు విస్తరించడంతో దీనిపై విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు సిట్ విచారణకు ఆదేశించారు.

**పక్కా ప్రణాళికలో భాగంగానే**
ఈ కేసులో ప్రజల నుంచి సేకరించిన పెట్టుబడి సొమ్మును ఎండీతో పాటు కీలక ఉద్యోగులు భారీగానే వెనుకేసుకున్నారు. వారాంతాల్లో చీరాల, సూర్యలంక బీచ్‌లు, ఖరీదైన హోటళ్లలో సంస్థ ఉద్యోగులు, డిస్ట్రిబ్యూటర్లతో కలిసి విందు వినోదాలు చేసుకునేవారు. పక్కా ప్రణాళిక భాగంగానే ఎండీ అంకుశం తన పూర్వాపరాలు బయటకు రాకుండా అనేక జాగ్రత్తలు తీసుకున్నారు. తన కుటుంబం చిత్తూరులో ఉంటుందని మాత్రమే ఉద్యోగులకు చెప్పేవాడు.

ఫోన్లు స్విచాఫ్ చేసి అజ్ఞాతంలోకి ఈ సంస్థ ఓ మైనార్టీ మహిళ పేరుతో నమోదైందని తెలిసింది. ఎండీతో పాటు సంస్థలో చక్రం తిప్పిన కీలక వ్యక్తులు ఆచూకీ ఇంకా దొరకలేదు. ఫోన్లు స్విచాఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. డిస్ట్రిబ్యూటర్లు, కస్టమర్లు సొమ్ము చెల్లించేందుకు వస్తే స్కానర్ పనిచేయడం లేదని చెబుతూ వీరు సొంత ఖాతాలకు బదిలీ చేయించుకునే వారు. పలుసార్లు కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల నంబర్లకు ఫోన్‌పే చేయించేవారు. ఆ మొత్తాల్ని తిరిగి తమ ఖాతాలకు బదిలీ చేయించుకునేవారు.

**ఇలా పెద్ద మొత్తంలో లావాదేవీలు జరిగాయి.**
మేనేజరు ఖాతాకు ఇలా దాదాపు రూ. 2 కోట్ల వరకు వెళ్లినట్లు తెలిసింది. ఆ డబ్బుతో రాయలసీమలో నెల క్రితం ఆస్తులు కొనుగోలు చేసినట్లు సమాచారం. వంట పాత్రలు తోముకునే స్క్రబ్బర్లు మాత్రమే కాకుండా రెండు నెలల నుంచి డ్రైఫ్రూట్స్ వ్యాపారం కూడా ప్రారంభించినట్లు తెలిసింది.

**డ్రైఫ్రూట్స్ ప్యాకింగ్ చేస్తే డబ్బులు**
డ్రైఫ్రూట్స్ ఇచ్చి వాటిని ప్యాకింగ్ చేసి ఇస్తే డబ్బులు చెల్లిస్తానని కూడా డిపాజిట్లు వసూలు చేశాడు అంకుశం. దీని ద్వారా ఎక్కువ మొత్తం కొల్లగొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిసింది. మోసపోయిన వారు నగరంలోని సత్యనారాయణపురం స్టేషన్‌కు భారీగా వస్తున్నారు. వివిధ జిల్లాల నుంచి కూడా చేరుకుంటున్నారు. వీరి నుంచి పోలీసులు స్టేట్‌మెంట్లు తీసుకుంటున్నారు. వీరు చెల్లించిన సొమ్ము తాలూకు రశీదులు, తీసుకున్న బాండ్లను పరిశీలిస్తున్నారు. ఆదివారం రాత్రి వరకు 398 మంది వరకు వచ్చారు. వీరు సుమారు 6 కోట్లు వరకు డిపాజిట్లు చెల్లించినట్లు తేలింది.

**సిట్ ఏర్పాటు**
పలు జిల్లాల పరిధిలో ఈ మోసం విస్తరించి ఉండడం, ఎక్కువ మంది బాధితులు ఉండడంతో కేసు దర్యాప్తు కోసం సీపీ రాజశేఖర బాబు సిట్‌ను ఏర్పాటు చేశారు. దీనికి క్రైమ్ డీసీపీ తిరుమలేశ్వరరెడ్డి నేతృత్వం వహిస్తున్నారు. ఇందులో టాస్క్‌ఫోర్స్ ఏడీసీపీ లతాకుమారి, ఎస్‌బీ ఏసీపీ భానుప్రకాశ్‌రెడ్డి, తదితరులు ఇందులో సభ్యులుగా ఉన్నారు.

# కారేపల్లిలో ఎర్రజెండాల చైతన్య నినాదం

● సీపీఐ ప్రజా చైతన్య యాత్రకు ఘన స్వాగతం

**టీ మీడియా,ఆగస్ట్10,సింగరేణి(కారేపల్లి):**
కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ,రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర సోమవారం కారేపల్లికి చేరుకుంది.యాత్రకు స్థానిక సీపీఐ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఎర్రజెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ కార్యకర్తలు యాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పేదలు,రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని విమర్శించారు.మోదీ పాలనలో ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీలు అమలుకు నోచుకోలేదని ఆరోపించారు.

**వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టారు**
రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంపై భారాలు పెంచుతోందని సురేష్ విమర్శించారు.రసాయన ఎరువులు, పురుగుమందుల ధరలు గత ఐదేళ్లలో భారీగా పెరిగాయని పేర్కొన్నారు.కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం రైతుల అప్పుల విషయంలో మాత్రం అదే చొరవ చూపడం లేదని ఆరోపించారు.నిత్యం రామనామం జపించే బీజేపీ పాలకులు,రాముడి పేరుతో సేకరించిన నిధుల్లో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.



# కార్పొరేట్ల సేవలో తరిస్తున్న మోదీ ప్రభుత్వం

● కార్మిక,రైతుసంఘాల ఆధ్వర్యంలో జైల్ భరో



**టీ మీడియా, ఆగస్టు 10, కొత్తగూడెం:** కార్మిక ,రైతు వ్యవసాయ కార్మిక హక్కులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్రమైనదాడి చేస్తుందని, కార్పొరేట్ల సేవలో తరిస్తూ ప్రజల హక్కుల్ని హరిస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ముత్యాల విశ్వనాథం అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి చంద్రారెడ్డిఏఐకేఎంఎస్ నాయకులు సురేందర్ ఊక్లాసిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విశ్వం శెట్టి పూర్ణచంద్రరావు ఐ ఎన్ టి స జిల్లా కార్యదర్శి జలీల్ ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జాటోత్ కృష్ణ మాట్లాడారు. ఈ సందర్భంగాఈ జైలు భరో కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఏఐటిసి జిల్లా కార్యదర్శి నారాటి ప్రసాద్ ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి సీతారామయ్య టి యు సి ఐ నాయకులు గోపాల్రావు ఐఎన్టీయూసీ నాయకులు నాగభూషణం అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలిగించే వ్యవసాయ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు మోడీ ప్రభుత్వం గద్దె నుండి దిగిపోండి అంటూ ఆందోళనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు జీడీపీ పెంచుతామని చెప్పిన మోడీ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచారని ధరలను పెంచి ప్రజల జేబుకు చిల్లు పెట్టారని విమర్శించారు సంపద సృష్టికర్తలైన కార్మికులు రైతు వ్యవసాయ కార్మికుల హక్కులను నిరాకరిస్తున్న మోడీ ప్రభుత్వం నిరంకుశ వైఖరిపై క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తి తోటి భవిష్యత్తులోనూ మరిన్ని పోరాటాలను కొనసాగిస్తామని నేతలు హెచ్చరించారు కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్లో వందలాది మంది రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులు రహదారిపై బైఠాయించడంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది దీంతో పోలీసులు కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులను ప్రజలను అరెస్టు చేసి త్రీటౌన్ మరియు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ఎస్ కే యం నాయకులు అమర్లపూడి రాము అవును మధు సిఐటియు నాయకులు లిక్కి బాలరాజు భుఖ్య రమేష్ దొడ్డ రవి సత్య ఏ ఐ కె ఎస్ నాయకులు కొండబోయి వెంకటేశ్వర్లు కోబల్ కున్సోత్ ధర్మ వీర్ల రమేష్ తిరుపతిరావు వెంకట్రావు తులసి రామ్ఏఐటీయూసీ నాయకులు జమలయ్య ఎస్ కే యం నాయకులు బుర్ర వెంకన్న కల్తీ వెంకటేశ్వర్లు కుమార్ సంజీవ్ ప్రసాద్ ఆదిలక్ష్మి మంగమ్మ ఉమా జ్యోతి లక్ష్మి ఇందిరా పద్మ రజిత తదితరులు పాల్గొన్నారు

# నల్లదానాన్ని వెలిగి తీయాలి: దండి సురేష్

● పలు గ్రామాల్లో సిపిఐ జన చైతన్య యాత్ర



**టీ మీడియా, ఆగస్టు 10,కామేపల్లి:** దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయి పాలను కొనసాగిస్తే ప్రజలు సహించరని తిరుగుబాటు చేస్తారని సిపిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి దండి సురేష్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్ర సోమవారం మండలంలోని ఊట్కూర్, కామేపల్లి, తాళ్ల గూడెం, కొత్త లింగాల, పండితాపురం గ్రామాల్లో కొనసాగింది. ఈ యాత్ర సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన బహిరంగ సభల్లో కొత్త లింగాలలో జరిగిన విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మోసపూరిత అబద్దాలతో అధికారంలోకి వచ్చి 12 ఏళ్లు పూర్తి కావస్తుందని కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలన తీరుగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగితే వారికి పట్టిన గతే ఈ పాలకులకు పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు, జిల్లా సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, ఏపూరి లతా దేవి, జిల్లా నాయకులు పోటు కళావతి, సింగు నరసింహారావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, యంగల ఆనందరావు,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, తాటి నిర్మల,సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, మండల నాయకులు సతకోటి సత్యనారాయణ, బండి శ్రీను, అంబడిపూడి జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్డు కై పట్టణ ఎస్ ఐ కి వినతి పత్రం



● డబుల్ బెడ్రూం కాలని వాసులు

**టీ మీడియా, ఆగస్టు 10 పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ పరిధిలోని రెండు మైళ్ళ దూరంలో వుండే డబుల్ బెడ్రూం కాలనివాసులకు సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు పట్టణ ఎస్ ఐ వెంకటేశ్ గౌడ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు డబుల్ బెడ్రూం ల నుండి పట్టణానికి సమీపాన వున్న డబుల్ బెడ్రూం కాలని వాసులు నిరంతరం పెబ్బేరు పట్టణానికి వెళ్ళాలంటే కాలని వాసులు కొంత దూరం హైవే పై వ్యతిరేక దిశలో రాకపోకలు సాగించాలి లేకపోతే జీవనం సాగడం కష్టం అలా రాకపోకలు జరగాలంటే సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలనీ కాలనిలో నడవలేని స్థితిలో వున్నవారు వున్నారు ముఖ్యంగా డివైడర్ లేక రోడ్డు దాటాలంటే చాలా ఇబ్బంది వ్యతిరేఖ దిశలో వాహనములను నడపడం వల్ల ఎదురుగా వస్తున్న వాహనముల వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ఇది వరకు చాలా మంది ఆనాథలుగా మిగిలి పోయారు నిన్న జరిగిన ఆక్సిడెంట్ లో ఒకరు మరణించడం మరొక వ్యక్తి నిమ్స్ హస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు డబుల్ బెడ్రూం కాలనీ వాసులకు సర్వీస్ రోడ్డు ద్వారా శాశ్వత పరిష్కారం చూపించగలరని కోరారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభ..

● నివాళులర్పించిన కేటీఆర్



**టీ మీడియా, ఆగస్టు 10, నర్సంపేట :** దివంగత నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభ సోమవారం వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పెద్ది చిత్రపటానికి పూలమాల వేసి అశ్రునివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన నిలిచి నడిపించిన గొప్ప నాయకుడు పెద్ది అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా నర్సంపేటలో రాబోయే రోజుల్లో నిర్మించనున్న మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెడతామని కేటీఆర్ కీలక ప్రకటన చేశారు.ఎంతకాలం జీవించామన్నది ముఖ్యం కాదు, ఎలా జీవించామన్నదే ప్రధానమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఒకే ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ ప్రజల గుండెల్లో పెద్ది చెరగని ముద్ర వేశారని, ఆయన అంత్యక్రియలకు వచ్చిన జనసందోహమే దానికి నిదర్శనమని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి కేసీఆర్కు సన్నిహితుడిగా ఉంటూ జులై 31న గుండెపోటుతో కన్నుమూసిన సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, పార్టీ తరపున రూ. 2.25 కోట్ల ఆర్థిక సహాయం (ఇద్దరు పిల్లలకు చెరో కోటి రూపాయలు, తల్లి సంక్షేమానికి రూ. 25 లక్షలు) అందించినట్లు వివరించారు.

# ఆహార భద్రతకు ఇథనాల్ ముప్పు

● లోక్‌సభలో ఎంపీ రఘురాం రెడ్డి ఆందోళన



**టీ మీడియా, ఆగస్టు 10, న్యూఢిల్లీ:** దేశంలో మారుతున్న ఇంధన అవసరాలు, కార్మికుల వేతనాల స్థితిగతులపై పార్లమెంటులో కీలక చర్చ సాగింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా సోమవారం లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వేర్వేరు అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇథనాల్ ఉత్పత్తి కోసం ఆహార పంటల వాడకం వల్ల భవిష్యత్తులో ఎదురుకానున్న ఆహార భద్రత ప్రమాద సంక్షోభంపై 377 నిబంధన కింద ఎంపీ రఘురాం రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముమ్మాటికీ ?ఆహార భద్రతకు పెను ముప్పే. చెరకు, ధాన్యం, మొక్కజొన్న వంటి ఆహార పంటల నుంచి ఇథనాల్ ఉత్పత్తిని విపరీతంగా పెంచడం వల్ల భవిష్యత్తులో ఆహార భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. ఆహార ధాన్యాలను ఇథనాల్‌కు మళ్లించడం ద్వారా ప్రజల వినియోగానికి లోటు ఏర్పడి, ఎగుమతులకు లభ్యత తగ్గి, ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆహార భద్రత ముప్పు సందిగ్ధత కారణంగా రైతులు తృణధాన్యాలు, నూనెగింజల సాగును తగ్గించి, ఇథనాల్ ముడిసరుకైన చెరుకు వైపు మళ్లే ధోరణి పెరుగుతోందని, ఇది పోషకాహార భద్రతను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. నీటి వినియోగం అత్యధికంగా ఉండే చెరుకు సాగు విస్తరణ వల్ల భూగర్భ జలాలు ఇప్పటికే క్షీణిస్తున్న ప్రాంతాల్లో పరిస్థితి మరింత దిగజారుతుందని హెచ్చరించారు.

**కార్మికుల వేతనాలు, జీవన ప్రమాణాల పరిస్థితేంటి..?**

దేశంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కార్మికుల సగటు వాస్తవ వేతనాలు, జీవన ప్రమాణాలపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖల సహాయ మంత్రి శోభా కరంద్లాజే లిఖితపూర్వక సమాధానమిచ్చారు. 20 రాష్ట్రాల్లో ఎంపిక చేసిన 600 గ్రామాల నుంచి జాతీయ నమూనా సర్వే సంస్థ (చీూూ) సేకరించిన సమాచారం ఆధారంగా జూన్ 2025 వరకు వ్యవసాయ, వ్యవసాయేతర వృత్తుల సగటు రోజువారీ వేతన రేట్లను అధ్యయనం చేసినట్లు తెలిపారు. ఇండస్ట్రియల్ వర్కర్ల కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (జూ×–×ఔ) పెరుగుదలకు అనుగుణంగా వీటిని ఎప్పటికప్పుడు సవరిస్తామని పేర్కొన్నారు. 30.03.2026 నాటికి నోటిఫై చేసిన కనీస వేతనాల వివరాలను వెల్లడించారు.

**అమలు లోకి 2019 వేతనాల కోడ్**

కార్మికుల ఆదాయ భద్రత, ఉద్యోగ నాణ్యతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కేంద్ర మంత్రి తెలిపారు. 'కోడ్ ఆన్ వేజెస్, 2019' (ఒష్ట్రవ జశీవ శీఅ ఔఖ్రవం, 2019) చట్టం నవంబర్ 21, 2025 నుంచి అమల్లోకి వచ్చిందని, కనీస వేతన చట్టం–1948, వేతనాల చెల్లింపు చట్టం–1936, బోనస్ చెల్లింపు చట్టం–1965, సమాన వేతన చట్టం–1976లను విలీనం చేసిందని తెలిపారు. ఈ కోడ్ నిబంధనలను పటిష్టంగా అమలు చేసేందుకు ముమ్మర కృషి చేస్తున్నట్లు వివరించారు.

# నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, ఆగస్టు 10 పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ పట్టణంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు పట్టణ పారిశుధ్యాన్ని మెరుగుపరిచేలా సివరేజ్ ప్రాజెక్టు చేపట్టాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.ఎమ్మెల్యే విజ్ఞప్తి పై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి తక్షణమే సంబంధిత అధికారులతో చర్యలు తీసుకుని ప్రాజెక్టులకు ఆమోదం కల్పించారు స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్ బి ఎం) 2.0 కింద హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ ఏ ఎం) విధానంలో ఎల్ ఎస్ కాంట్రాక్ట్ సిస్టమ్ ద్వారా చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో పెబ్బేరు మున్సిపాలిటీకి రూ 9,20 కోట్లు కేటాయించారుమౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని వనపర్తి నియోజకవర్గంలో పట్టణాభివృద్ధికి మరింత ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు పట్టణ ప్రజలు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నిధులు మంజూరి చేయించడంపై హర్షం వ్యక్తం చేశారు

# ముగిసిన నవోదయ దరఖాస్తు గడువు

**టీ మీడియా, ఆగస్టు 10 ,కూసుమంచి:** ఖమ్మం జిల్లాలోని పాలేరు జవహర్ నవోదయ విద్యాలయలో 2027 – 28 విద్యా సంవత్సరానికి 6 వ, తరగతి లో ప్రవేశానికి దరఖాస్తు గడువు ఈనెల 10 వ, తేదీ ( సోమవారం ) వరకు ముగిసినట్లు ప్రిన్సిపల్ సి హెచ్. వెంకటరమణ పేర్కొన్నారు.అభ్యర్థులు దరఖాస్తుల్లో తప్పులను ఈనెల 12 వరకు ఎడిట్ ఆప్షన్ తో ఆన్లైన్ లో సవరించుకోవచ్చని ప్రిన్సిపల్ తెలిపారు దరఖాస్తు ఫారం లో ఎడిట్ చేసుకోవడానికి అభ్యర్థి పేరు, తల్లి /తండ్రి పేరు, పుట్టిన తేది, లింగం, జాతీయత/కులం, చిరునామా, పాఠశాల వివరాలు వాటిని ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు, ఈ అవకాశాన్ని దరఖాస్తు అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకటరమణ కోరారు.

# సీఐటీయూ ఆధ్వర్యంలో జైల్ భరో

**టీ మీడియా ఆగష్టు 10 ఆళ్లపల్లి :** కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ యాజమాన్యాలకు లాభం చేకూర్చేలా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, సోమవారం ఆళ్లపల్లి మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో 'జైల్ భరో' కార్యక్రమం ఉధృతంగా సాగింది. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే ఎం ఇచ్చిన పిలుపుమేరకు ఈ నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీపీఐ మండల మాజీ వైస్ ఎంపీపీ, జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కొమరం హనుమంతరావు, ఐకేపీ వీఓఏ మండల అధ్యక్షుడు దొడ్డి రాము, సీఐటీయూ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సుగుణ, బోజమ్మ, సుభద్ర, జయశ్రీ, శిరీష, జి. పార్వతి, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# యువ సమ్మేళనం జయప్రదం చేయండి



**టీ మీడియా, ఆగస్టు 10 ,మక్తల్:**
ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు మక్తల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో యువ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని యువ సమ్మేళన సమితి అధ్యక్షులు వన్నవాడ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా రాక సుధాకర్ హాజరు కానున్నారని తెలిపారు. కావున యువత అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా సంఘ్ పరివార్ నాయకులు వివిధ ప్రాంతాల యువతతో సమావేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పీకే నరసింహ, మహేష్ సాగర్, కురవలింగం, నరేందర్, బ్యాటరీ రాజు, మంజునాథ్, రాజా గౌడ్, అంజన్ ప్రసాద్, కల్లూరి అంజి, నాగరాజ్, కోల్పూర్ రాము మేస్త్రి, రాహుల్, నరేష్ పాల్గొన్నారు.

# వైద్యం వికటించివిద్యార్థిని మృతి..



● పరారీలో వైద్యుడు

**టీ మీడియా,ఆగస్టు 10 , బస్వాపురం:**
ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం బస్వాపురంలో విషాదం చోటు చేసుకుంది. వైద్యం వికటించి 8వ తరగతి విద్యార్థిని మృతి చెదింది. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని జలుబు, జ్వరంతో అస్వస్థతకు గురికావటంతో బాలిక తల్లిదండ్రులు స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లారు. ఆర్ఎంపీ ఇంజెక్షన్ ఇచ్చిన అనంతరం బాలికకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడడంతో.. వెంటనే ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అక్కడ వైద్యులు ఈసీజీ నిర్వహించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈమేరకు బాలిక తండ్రి ఆర్ఎంపీ వైద్యుడిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, ఆర్ఎంపీ వైద్యుడు పరారీలో ఉన్నట్లు సమాచారం.

# అనర్హులకు అవకాశం ఇవ్వొద్దు

● ఈఎంసీ చైర్‌పర్సన్ పి.అనిత

**టీ మీడియా,ఆగస్టు 10 , ఖమ్మం రూరల్:**
ప్రభుత్వం నూతనంగా అందించబోయే చేయూత పింఛన్లలో ఏ ఒక్క అర్హుడు మిగులొద్దని, అదే సమయంలో అనర్హులకు అవకాశం కల్పించవద్దని ఏదులాపురం మున్సిపల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ పి.అనిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో చేయూత పింఛన్ల అర్హుల జాబితా ఎంపికపై మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్‌పర్సన్ మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలకు లోబడి అర్హులను గుర్తించాలన్నారు. పింఛన్ అనేది నిరుపేదలకు సామాజిక భద్రత అని ఈ భద్రత కల్పించే ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమాన్ని జాగ్రత్తగా ఎంపిక చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి వార్డు నుండి వచ్చిన దరఖాస్తును నిషితంగా పరిశీలించాలన్నారు. వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, వార్డు కౌన్సిలర్లతో సమన్వయం



చేసుకుంటూ సక్రమంగా ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ టి.నవీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మండల కమిటీలు 15 వరకు పూర్తి

● కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తూములూరి

**టీ మీడియా, ఆగస్టు 10, కూసుమంచి:**
కాంగ్రెస్ పార్టీ మండల పూర్తి స్థాయి కమిటీలను ఆగస్టు15 లోపు పూర్తి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తూములూరి.నరసింహరావు సూచించారు. రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం కూసుమంచి లో సోమవారం కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి.శ్రీనివాస రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి.వెంకటరెడ్డి ని ఆయన మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు కేటాయించిన రిజర్వేషన్ల తో పాటు 30 శాతం మహిళా కోటాను ఉపయోగించి 21 మంది సభ్యులతో మండల కమిటీ పూర్తి చేసి ఆగష్టు 15 వరకు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపార్టీ ఉపాధ్యక్షుడు మంకేన.వాసు,ప్రధాన కార్యదర్శి,ఎండి.హాఫీ జుద్దీన్,కార్యదర్శి గొల్లపూడి.వీరన్న తదితరులు పాల్గోన్నారు.



# నెల్లూరి భద్రయ్యని పరామర్శించిన



● గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల

**టీ మీడియా, ఆగస్టు 10 ,నేలకొండపల్లి:**
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం మండ్రాజుపల్లి గ్రామంలో ఇటీవల అస్వస్థతకు గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య గారిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరామర్శించారు..అనంతరం వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి



జెర్రిపోతుల అంజనీ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**పలు కుటుంబాలను పరామర్శ**

నేలకొండపల్లి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరామర్శించారు ..మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి గుడిబోయిన సైదులు గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మోర మల్లయ్య గారి సతీమణి మోర పద్మ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు




● వ్యతిరేకించండి:తెలంగాణ రైతు సంఘం

**టీ మీడియా,ఆగస్టు 10 ,కూసు మంచి :**
కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలందరూ సంఘటితంగా వ్యతిరేకించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మాతరావు పిలుపునిచ్చాడు. సోమవారం మండల కేంద్రం కూసుమంచిలో సి పి ఎం, సి ఐ టి యు, ఏ ఐ ఏ డబ్ల్యు యు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. కూసుమంచి మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనం నుండి ఆ య సంఘాల నాయకులు కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి, నేలకొండపల్లి వైపు రోడ్డు మీదుగా స్థానిక బస్టాండ్ సెంటర్ కి చేరుకొని నిరసన తెలియజేశారు.. ఈ సందర్భంగా మండల వ్యవసాయ య కార్మిక సంఘం అధ్యక్షులు తోటకూరి రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసా య కార్మిక సంఘం నాయకులు మల్లెల సన్మంతరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు, వాటి నిబంధనలను పూర్తిగా రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు 2025ను వెనక్కి తీసుకోవాలని, డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిత్తూరు వెంకన్న, తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎడవల్లి రమణారెడ్డి,బిక్క సాని గంగాధర్,చేగొమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శీను, సిఐటియు మండల అధ్యక్షుడు భూక్య హుస్సేన్, పందిరి శ్రీను, టీఎంకెఎంకెఎస్ జిల్లా కార్యదర్శి సింగం కృష్ణంరాజు, సింగం సోమయ్య, ప్రజా సంఘాల నాయకులు శీలం గురుమూర్తి చీర్ల రాధాకృష్ణ, కర్ల బాబు , జవ్వాజి శీను, కందుల బాబు, ఎర్రబోయిన సురేష్ నిమ్మల ఉపేందర్ మామిడాల ఉపేందర్ ఎస్.కె బాబు,వెన్ను ఉపేందర్,రూప్లా నాయక్, బాసు నాయక్, ఆరుట్ల శ్రీను వీరబాబు బెల్లం నాగేశ్వరరావు ప్రతాప్, ప్రజాసంఘాల నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా జైలు బరో

● సిపిఎం నాయకులు అరెస్ట్

**టీ మీడియా,ఆగస్టు 10 , మధిర:**
పట్టణంలో ఈరోజు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం మరియు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జైలు బరో కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మరియు నాయకులు శీలం నరసింహారావు మందా సైదులు పాపినేని రామ నరసయ్య పడకంటి మురళి మరియు ఇతర నాయకులు పాల్గొని అరెస్టు కావడం జరిగింది. మొదట సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం నాయకులు స్థానిక ఎండిఓ కార్యాలయం ఎదుట సమావేశం నిర్వహించి పెద్ద సంఖ్యలో హమాలి వర్కర్లు ఆశ వర్కర్లు మధ్యాహ్న భోజన వర్కర్లు అంగన్వాడి టీచర్ మరియు వర్కర్లు ఆర్డబ్ల్యూఎస్ వర్కర్లు ఇంకా ఇతర స్కీం వర్కర్లు, వ్యవసాయ కార్మికులు రైతులు పాల్గొని తమ డిమాండ్ల సాధన కోసం నినాదాలు చేశారు అనంతరం భగత్ సింగ్ విగ్రహం వద్ద బ్రిడ్జి నుండి రాకపోకలను రాస్తారోకో నిర్వహించి అడ్డుకున్నారు.



ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక వ్యవసాయ కార్మికులకు వ్యతిరేక చట్టాలను చేస్తూ సాధారణ ప్రజలను మరింత పేదలుగా మార్చే కుట్ర చేస్తుందని వారి హక్కులను కాల రాస్తుందని దీనికి నిరసనగా దేశవ్యాప్తంగాఆందోళననిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

రానున్నరానున్న కాలంలో ప్రజలసమస్యల పరిష్కారంకోసం మరిన్నిఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంద సైదులు వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య సిఐటియు పట్టణ కన్వీనర్ పడకంటి మురళి రైతు సంఘం మండల కార్యదర్శి మందడపు ఉపేంద్ర రావు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అంగడాల అమరయ్య షేక్ ఉద్దండు సాహెబ్ నాయకులు తేలపోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. వివిధ ప్రజాసంఘాల నాయకులను కార్యకర్తలను ఈ సందర్భంగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు.

# తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి చిన్నారులకు పెన్షన్లు




● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 10, హనుమకొండ :**
తెలంగాణలో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రభుత్వం పూర్తి భద్రత, భరోసా కల్పిస్తుందని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధితో భాధ్యపడే చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ మంజూరూ కార్యక్రమానికి కృతజ్ఞత తెలుపుతూ హనుమకొండ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహించిన కృతజ్ఞతా సభలో మంత్రి పొంగులేటి గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు తలసేమియా మరియు సికిల్ సెల్ వ్యాధితో బాధపడే చిన్నారులకు పెన్షన్ కు సంబంధించిన హెల్ప్ డెస్క్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలలోని పిల్లలకు వచ్చే ఈ దీర్ఘకాల వ్యాధితో ఆ కుటుంబాలు ఎంతో ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఆ కుటుంబాలకు అండగా ఉండేలా భద్రత, భరోసానిచ్చేలా మెదలుపెట్టిన ఆభయహస్తం పెన్షన్ పథకం బాధిత చిన్నారులందరికి అందేలా చూడాలని మంత్రిగారు అధికారులకు సూచించారు. అవసరమైతే అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కూడా అందించడానికి ఈ ప్రభుత్వం సిద్దంగా ఉందని మంత్రి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారు, కే. ఎల్. నాగరాజు గారు, జిల్లా కలెక్టర్ గారు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ సభ్యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.